శ్రద్ధ



శ్రీరస్తు ! శుభమస్తు !! అవిఘ్నమస్తు !!!



సబూరి

శ్రీ సచ్ఛిదానంద సమర్థ సద్గురు సాయినాధ మహరాజ్‌కీ జై

# విశ్వ సాయి ద్వారకామాయి శక్తిపీఠం

## "కోటి శ్రీ శిరిడి సాయి గాయత్రి మహామంత్ర జపము మరియు అన్నదానము-2022"

## అక్టోబర్ 5, 2022 (దసరా) నుండి డిసెంబర్ 7, 2022 (దత్తజయంతి) వరకు

కరోనా మహమ్మారి(COVID-19) నివారణార్థం, ప్రపంచవ్యాప్తముగా విశ్వశాంతి మరియు విశ్వ మానవశ్రేయస్సు కొరకు వరుసగా 8వ సంవత్సరము నిర్వహించబడును.



శ్రీ శిరిడి సాయి ఉపాసకులు
**గురూజి శ్రీ లక్ష్మోజి**





**శ్రీ గురు వాణమ్మ**
(12-07-1935 :: 29-06-2013)

### మంత్రం జపించు విధానము:

ఈ మహామంత్రమును వ్యక్తిగతముగా లేదా పరిమితముగా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారము కరోనా నివారణ పద్ధతులు (మాస్కులు, భౌతిక దూరం) పాటిస్తూ స్వచ్ఛందముగా పాల్గొనగలరు.

### జపమాలల సంఖ్య మాకు తెలియజేయు విధానము:

ఈ మహామంత్రమును 9 సార్లు కాని, 18, 54,108....10800 సార్లు లేదా మీ యధాశక్తి జపించవచ్చును. శ్రీ శిరిడి సాయి గాయత్రి మహా మంత్రమును మీరు ఎన్నిసార్లు జపిస్తే ఆ సంఖ్యను మా "Viswa Sai" app లో కానీ ("Viswa Sai" app ను google/apple store నందు ఉచితముగా డౌన్‌లోడ్ చేసుకొనగలరు) లేదా మా వెబ్‌సైట్: www.viswasaidwarakamai.org లేదా ఈమెయిల్: info@viswasaidwarakamai.org ద్వారా తెలియపరచగలరు.





### అన్నదాన వివరములు:

- ప్రభుత్వ కరోనా నివారణ చట్టముల కనుగుణంగా అన్నదాన సేవా కార్యక్రమములో రొట్టె, బ్రెడ్, బిర్యాని, అన్నము, పులిహోర, పండ్లు, ఫలహారాలు మొదలగునవి మీ శక్తిమేర దానము చేయవచ్చును లేదా అనాధ శరణాలయములకు ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చును.
- సకల జీవులకు అనగా ఆపన్నులు, నిరాశ్రయులు (దివ్యాంగులు, వయోవృద్ధులు, అనాధ బాలలు మొదలగువారు) మరియు పశు పక్ష్యాదులకు (గోవులు మొదలగునవి) అన్నదానము చేయవచ్చును.
- ఒకరికి భోజనము పెట్టినట్లయిన ఒక సంఖ్యగా పరిగణించవచ్చును. ఈ ప్రకారముగా భక్తిశ్రద్ధలతో అన్నదానము చేసి మీరు ఎంత మందికి ఆహారము అందిస్తారో ఆ సంఖ్యను మా వెబ్‌సైట్‌లో పేర్కొనగలరు.

## శ్రీ శిరిడి సాయి గాయత్రి మహామంత్రము

### మంత్రము

ఓం శిరిడి వాసాయ విద్మహే !
సర్వ సిద్ధిశ్చ ధీమహి !
తన్నో సాయి ప్రచోదయాత్ !!

**తాత్పర్యము:** ఓంకార రూపుడు, శిరిడిలో కొలువైయున్న సచ్ఛిదానంద స్వరూపుడు అనగా సత్యము, జ్ఞానము, బ్రహ్మానందమునకు స్వరూపమైనవాడును, స్వయంప్రకాశకుడగు శ్రీ శిరిడి సాయినాథ పరబ్రహ్మమును ధ్యానించుచున్నాను. సర్వసిద్ధులకు అధిపతియై అష్టసిద్ధులకును (అణిమాసిద్ధి, గరిమాసిద్ధి... మొదలగునవి), యోగసిద్ధులకును (త్రికాలజ్ఞత్వము, అపరాజత్వము... మొదలగునవి) మరియు ఉపసిద్ధులకును (సంకల్పసిద్ధి, అనుర్మితత్వసిద్ధి మొదలగునవి) నిలయమై తనను ప్రేమతో కూడిన భక్తిశ్రద్ధలతో కొలిచెడివారలకు అర్హతను బట్టి కరుణతో సిద్ధులను మరియు సచ్ఛిదానంద స్థితిని అనుగ్రహించే శ్రీ శిరిడి సాయినాథ పరబ్రహ్మను మా పై కరుణ చూపమని హృదయపూర్వకముగా సర్వశ్య శరణాగతి వేడుచున్నాను.

"ఆకలిగా ఉన్నవారికి అన్నం పెట్టినట్లయిన నాకు భోజనము పెట్టినట్లే" అన్న శ్రీ సాయి దివ్యమైన పలుకులను ఆచరించి బాబా ఆశీస్సులు పొందుదాము.

**ముఖ్యగమనిక: కోవిడ్-19 జాగ్రత్తలు, నిబంధనలు, చట్టాలను పాటించండి.**

ఈ కార్యక్రమములో పాల్గొనుట పూర్తిగా వ్యక్తిగతము, విశ్వ సాయి ద్వారకామాయి సంస్థ ఎటువంటి బాధ్యత వహించదు.

**శ్రీ సాయి సేవకులకు సుస్వాగతము:** సాయితత్వమును తెలియజేయుటకు, అన్నదాన సేవా యజ్ఞములో పాల్గొనుటకు ఆసక్తిగల సాయి సేవకులు మమ్మల్ని సంప్రదించగలరు.


**విశ్వ సాయి ద్వారకామాయి శక్తిపీఠం,**
ఆధ్యాత్మిక, ఆత్మజ్ఞాన మరియు ప్రపంచశాంతి సాధన సేవా సంస్థ (అమెరికా, కెనడా, ఇండియా).
www.viswasaidwarakamai.org Email: info@viswasaidwarakamai.org
సాయిసేవకులు: ఓం ప్రసాద్, (అమెరికా): 408-802-8674, ఉమ, (ఇండియా): 91-6363016252, మాధవి, (ఇండియా): 91-7978605389, విశ్వ సాయి ద్వారకామాయి ఫోన్: 91 9908049194.